




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం| 25 ఆగస్టు 2025

పేజీలు 8


## ఆలయాల భూముల పై

# అక్రమార్కుల పాగా


శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా చిప్పగిరి మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన భూములపై అక్రమార్కులు కబ్జాలకు పాల్పడి, దొంగ పట్టాలు పుట్టించుకుని, కోర్టులు మొట్టికాయలు వేసినా ఇంకా అక్కడే బాగా వేసి తిష్ట వేసుకొని కూర్చున్నారని భక్తులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వేనంబర్లు 95బి, 99ఎ కింద ఉన్న ఏ.30.67 సెంట్ల భూమి ఆలయ విగ్రహములకు వస్త్రములు సమకూర్చుట కోసం ప్రత్యేకంగా కేటాయించబడింది. కానీ 1956ఇనాం యాక్ట్ ప్రకారం ఈ భూమిని వన్నాల అంజినేయ, వన్నాల తిమ్మప్ప అనే వారిని హక్కుదారులుగా

మిగతా 2లో

- **చోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ**
- **పట్టాలు ఇచ్చిన ఆ అధికారి ఎవరు..?**
- **కోర్టు ఉత్తర్వులు వచ్చినా ఎందుకు దేవాదాయశాఖ చర్యలు తీసుకోవడం లేదు..?**
- **ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు ఇచ్చినా ఎందుకు మౌనం..?**


శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం

## అవినీతి పై పాలకపక్షం

# ధ్వజం


మాట్లాడుతున్న మేయర్ బివై.రామయ్య

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న అధికారుల అవినీతిపై పాలకపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. సోమవారం నగరంలోని స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ బివై రామయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కమీషనర్ విశ్వనాథ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. మొత్తం రూ.4.6 కోట్ల అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుపై 15తీర్మాణాలను సమావేశం ఆమోదించింది. నగరంలోని రహదారులు, డ్రైనేజీ, పార్కులు,

మిగతా 2లో

- **పార్కులా.. ఫుడ్‌కోర్టులా..?**
- **16 వార్డులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి..**
- **నంద్యాల చెక్‌పోస్టు నుండి గార్గేయపురం వరకు రోడ్డు ఎప్పుడు పూర్తవుతుంది**
- **పన్నులేమో 16 వార్డులలో ..అభివృద్ధి మాత్రం కర్నూలులోనా..?**
- **రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం**
- **నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా.. మేయర్ బి.వై.రామయ్య**


మాట్లాడుతున్న కమీషనర్ విశ్వనాథ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి


మాట్లాడుతున్న కార్పొరేటర్ ఫరాజ్ ఖాన్


మాట్లాడుతున్న కార్పొరేటర్ పర్విన్


మాట్లాడుతున్న కార్పొరేటర్ కైపా పద్మలత


మాట్లాడుతున్న కార్పొరేటర్ కృష్ణమూర్తి

## నోటిఫికేషన్‌లో ఎలాంటి పొరపాట్లు ఉండరాదు

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- డిఎస్‌సి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

2లో


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

## యూరియా పక్కదారి ?

- లోతైన విచారణ చేపట్టాలని రైతుల డిమాండ్
- బాధ్యుల పై తగిన చర్యలు తీసుకోవాలంటూ రైతుల వినతి

7లో



## ఆదోనిలో వేరుశనగ వ్యాపారుల

# గ్రేడింగ్ లొల్లి

- ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పాసింగ్ విధానాన్ని రద్దు చేసిన అధికారులు
- టెండర్లు వేసేందుకు ముందుకురాని వేరుశనగ వ్యాపారులు
- ఎట్టకేలకు అధికారుల జోక్యంతో ఆలస్యంగా టెండర్లు, తూకాలు
- రైతు ప్రయోజనాలే ముఖ్యం -కల్పన మార్కెట్ యార్డ్ కార్యదర్శి (ఆదోని)

7లో


ఆదోని మార్కెట్ యార్డులో వేరుశనగ కొనుగోళ్లను ఆపేసిన దృశ్యం

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా


కర్నూలు కలెక్టరేట్ గేటు ఎక్కి ధర్నా చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్పలు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రధానంగా జిల్లాలో ఉన్న ఆదోని మెడికల్ కాలేజీని నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రభుత్వమే అడ్మిషన్స్ నిర్వహించాలన్నారు. కర్నూలు నగరంలో ఉన్న కెవిఆర్ జూ.కళాశాల విద్యార్థులకు

మిగతా 2లో

సూర్య
మంగళవారం | 25 ఆగస్టు 2025

# అవినీతిపై పాలకపక్షం ధ్వజం

(మొదటి పేజి తరువాయి)

పైప్‌లైన్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పలు తీర్మాణాలను ఆమోదించారు. జోన్‌ల ఏర్పాటు, వీధిదీపాల ఏర్పాటు, శునకాల బెడద నివారణ, శంకు స్థాపన చేసిన అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయడం, పారిశుద్ధ్యం, మున్సిపల్ పార్కింగ్ ప్రదేశాల్లో వ్యాపారాల నిషేదం పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ అధికంగా పన్నులు కట్టేది వెంచర్లలో నివాసముంటున్న మా కల్లూరు అర్బన్ 16వార్డుల్లో ఉన్న ప్రజలు అయితే అభివృద్ధి మాత్రం కర్నూలులో చేస్తున్నారని మండి పడ్డారు. ప్రధానంగా కర్నూలుకు రూ.50కోట్లు మంజూరు చేస్తే, కల్లూరు అర్బన్‌కు మాత్రం రూ.24కోట్లు మాత్రమే చేస్తారా అని ప్రశ్నించారు. కనీస మౌలిక వసతులు తాగునీరు, వీధి లైట్లు, కాలువలు, రోడ్లు కూడా వేయలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందన్నారు. నంద్యాల చెక్‌పోస్టు నుండి గార్గేయపురం వరకు ఏర్పాటు చేసిన 100ఫీట్ రోడ్డును ఎంతకాలానికి పూర్తి చేస్తారన్నారు. ఏడాది దాటిపోయినా నష్టపోయిన వారికి పరిహారం చెల్లించి లేదు..రోడ్డు వేసింది లేదు..అని కమీషనర్, అధికారులపై ధ్వజమెత్తారు. గతంలో ఉన్న కమీషనర్‌ను బదిలీ చేయించినా అధికారులలో మార్పు రావడం లేదన్నారు. కార్పొరేటర్లు క్రిష్టమూర్తి, సానా శ్రీనివాసులు, లక్ష్మిపురం నారాయణరెడ్డి, వివిధ వార్డుల కార్పొరేటర్లు మాట్లాడుతూ ప్రధానంగా నగరంలో గత ఏడాది కాలంగా వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కొన్ని ప్రాంతాల్లో నిత్యం లైట్లు వెలుగుతున్నాయని, మరికొన్ని ప్రాంతాలు లైట్లు లేక అంధకారంలో ఉన్నాయన్నారు. డ్రైనేజీ కాలువల సమస్య నిత్యం వెంటాడుతూనే ఉందని వర్షం పడినప్పుడు ప్రధాన రోడ్లలో మోకాళ్లలోతు నీరు నిలబడ్డా నీటిని తొలగించడంలో విఫలమవుతున్నా ఎటువంటి ఇబ్బందులు లేని రహదారులకు డివైడర్లు, కాలువలు నిర్మించడం అవసరమా అని ప్రశ్నించారు. నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో కార్పొరేషన్ అనుమతులతో మూడు షాపులు మొదటగా కేటాయించి పార్కును అభివృద్ధి చేశారు. ప్రస్తుతం 14షాపులను ఎవరు ఏర్పాటు చేశారని అది చిల్డ్రన్స్ పార్కునా..ఫుడ్ కోర్టునా..అని రెవెన్యూ అధికారులపై ధ్వజమెత్తారు. దీని ఆదాయం కార్పొరేషన్‌కు తెలియకుండా ఎవరు తింటున్నారో వారిని బయటపెట్టి కార్పొరేషన్‌కు ఆదాయం వచ్చేలా చేయాలన్నారు. వీధిలైట్ల విషయంలో ప్రతి వార్డులో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులలో చలనం లేదని ఇప్పటికైనా వీధిలైట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. లక్ష్మిపురం గ్రామాన్ని కార్పొరేషన్‌లో ఇసుక, గ్రావెల్, స్థలం కేటాయింపులకు, పన్నుల వసూళ్ల కోసమే కార్పొరేషన్‌లో విలీనం చేసుకున్నారా అని కార్పొరేటర్ నారాయణరెడ్డి కమీషనర్, అధికారులను నిలదీశారు. లక్ష్మిపురం గ్రామానికి చెన్నమ్మ సర్కిల్ నుండి వచ్చే రహదారి, జాతీయ రహదారి 44నుంచి వచ్చే రహదారికి ఇరువైపులా కంపచెట్లు తొలగిపోయాయని వాటిని తొలగించాలని, గ్రామానికి మంచి నీటి సౌకర్యం ఇంకా మెరుగు పరచాలని కార్పొరేటర్ నారాయణరెడ్డి కోరారు. సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎవరు సమయపాలన పాటించడం లేదని కనీసం సచివాలయాల్లో కంప్యూటర్, ప్రింటర్, వైట్ పేపర్లు కూడా లేవని, సచివాలయ సిబ్బంది ప్రతి పనికి తిప్పుకుంటున్నారని మేయర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో సచివాలయాల స్టేషనరీకి విడుదల చేసిన నిధులు కార్పొరేషన్ వారే వాడుకున్నారా లేదా సచివాలయాలకు ఇవ్వలేదా అనేది తెలపాలని కమీషనర్‌ను పట్టుబట్టారు. కార్పొరేషన్ పార్కింగ్ వసూళ్లను కేటాయించిన చోట కాకుండా నగరంలోని చిల్డ్రన్స్ పార్కు, గుత్తి పెట్రోల్ బంకు వద్ద ప్రైవేటు వ్యక్తులు ఇష్టానుసారంగా వసూలు చేయడం ఎవరి ఆద్వర్యంలో జరుగుతుందని రెవెన్యూ అధికారులపై కార్పొరేటర్లు మండిపడ్డారు. అధిక శాతం కార్పొరేటర్లు వీధిలైట్లు, కుక్కల బెడద, మంచినీటి సౌకర్యం, రోడ్లు, డ్రైనేజీ, చెత్తపైనే ఫిర్యాదు చేయడంతో కొంతసేపు సర్వసభ్య సమావేశంలో అధికారులు అయోమయంలో పడ్డారు. కర్నూలు నగరాన్ని చెత్త నగరంగా మార్చారని కలెక్టర్ చెప్పినా మున్సిపల్ అధికారులు మాత్రం దానిపైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తమరైనా చర్యలు తీసుకోవాలని కమీషనర్, మేయర్‌లకు ప్రధానంగా ఫిర్యాదులు చేశారు. దీనిపైన కమీషనర్ స్పందిస్తూ నేను వచ్చినప్పుటి నుండి అన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని వీలైనంత త్వరలో సమస్యలన్నింటికీ పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని పని చేయని అధికారులు, సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం గార్గేయపురం వద్దనున్న డంప్‌యార్డు వద్ద గ్రీన్ కో కంపెనీ వారికి చెత్తను కాల్చి కరెంటు ఉత్పత్తి చేసేందుకు ప్రస్తుతం 10ఎకరాలు కేటాయించామని, మరి కొంతకాలం తర్వాత 25ఎకరాలు కేటాయిస్తున్నామని తెలపడంతో ఈ విషయం తన దృష్టికి రాలేదని ఎవరి ద్వారా కేటాయించారని మేయర్ బివై రామయ్య కమీషనర్‌ను ప్రశ్నించగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కలెక్టర్ దీనిని కేటాయించారని ఆయన సమాధానం ఇచ్చారు. ఈ సమావేశానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ఉండేదుకు ముందుజాగ్రత్తగా సిఐ నాగరాజారావు ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, హెల్త్ అధికారి విశ్వేశ్వరరెడ్డి, ఎంఈఓ మనోహర్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ఎంటరమాలజిస్ట్ వెంకటేశ్వర్లు, ఆర్‌ఓ జునైద్, ఇశ్రాయిల్, ఎస్‌ఈ శేషసాయి, సిసి శ్రీకాంత్, ఆర్‌ఐలు, కార్పొరేటర్లు కైపా పద్మలత, ఫరాజ్ ఖాన్, పర్వీనా, మునెమ్మ, సానా శ్రీనివాసులు, ఏఈలు, పారిశుద్ధ్య పర్యవేక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిగణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం




మట్టివిగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ తెలిపారు. సోమవారంనాడు బనగానపల్లె పట్టణంలో పెట్రోల్‌బంకు మరియు పొట్టిశ్రీరాములు సెంటర్ నందు మట్టితో చేసిన వినాయకుని విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి.సి ఇందిరమ్మ వినాయక ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరు శీనయ్య, సి.ఐ ప్రవీన్ కుమార్‌లు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అందులో భాగంగానే బనగానపల్లె పట్టణంలో బి.సి ఇందిరమ్మ ఆధ్వర్యంలో నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించుకొని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కూడా కాపాడాలన్నారు. బనగానపల్లె పట్టణంలో ప్రతి ఒక మండపంలో మట్టి విగ్రహాలతో గణనాథున్ని ప్రతిష్టించుకొని పూజించాలన్నారు. పట్టణంలో గృహాలలో వినాయకున్ని పూజించే వారి కోసం మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను బి.సి ఇందిరమ్మ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

## ముస్లీంల స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ముస్లీంలకు స్మశాన వాటికికు ప్రభుత్వ స్థలం నుకేటాయించాలని మస్లీం సంఘం నాయకులు ఎస్ఎన్ఎంబువలి, మహమ్మద్, రంజాన్, రహంతుల్లా, జలీల్ కోరారు. సోమవారం తహసీల్దార్ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గోనెగండ్లలో దాదాపు 5000 వరకు ముస్లీం జనాబా ఉందని అందరు వ్యవసాయం పై ఆధారపడి జీవనం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న ముస్లీం స్మశాన వాటి శవాలతో నిండిపోవడంతో స్థలాభావం ఏర్పడిందని కావున అధికారులు స్పందించి ముస్లీంలకు స్మశానానికి స్థలం ను కేటాయించాలని కోరారు. ఇందుకు తహసీల్దార్ విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



## ఆలయాల భూములపై అక్రమార్కుల పాగా

(మొదటి పేజి తరువాయి)

గుర్తించినా 2000లో కొందరు అక్రమార్కులు ఈ భూమి మొత్తానికి అక్రమంగా పట్టాలు చేసుకొని భూములను ఆక్రమించుకున్నారు. చిప్పగిరి ప్రజలు ఈ అక్రమాన్ని గ్రహించి 2013లో కోర్టు ద్వారా పట్టాలను రద్దు చేయించుకున్నారు. అనంతరం అక్రమార్కులు హైకోర్టును ఆశ్రయించినా 2024లో డివిజన్ బెంచ్ కోర్టు వారి హక్కులను పూర్తిగా రద్దు చేస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. 2013లోనే దేవాదాయ శాఖ మరియు జెసి అసలైన వారసులను గుర్తించి వారికి హక్కులు కల్పించాలని కోర్టు ఆదేశించినప్పటికీ నేటి వరకు ఆదేశాలు అమలులోకి రాలేదు. ఇప్పటికీ అదే అక్రమార్కులు ఆ భూమిని అనుభవిస్తూ ఉండగా భక్తులు, గ్రామస్తులు, కలెక్టర్, దేవాదాయ శాఖకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమేనని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామస్తులు, భక్తులు ఏకగ్రీవంగా శ్రీ భోగేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవస్వామి ఆలయాలకు చెందిన ఈ భూములపై నుండి అక్రమార్కులను తక్షణమే తొలగించి అసలైన వారసులకు భూమి అప్పగించాలని, కోర్టు ఆదేశాలను పాటించి దేవాదాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

(మొదటి పేజి తరువాయి)



ధర్నా చేస్తున్న వారిని ఈడ్చుకెళ్తున్న పోలీసులు

హాస్టల్ వసతిని కల్పించాలన్నారు. ఎమ్మిగనూరులో ప్రభుత్వ బిసి ప్రీమెట్రిక్ సంక్షేమ వసతి గృహాన్ని, ఆలూరులో ప్రభుత్వ బాలిక బిసి ప్రీమెట్రిక్ సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమైందన్నారు. సంక్షేమ హాస్టళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అలాగే మెస్ బిల్లులు నెలకు రూ.3వేలు పెంచాలని, జీఓ 77ను రద్దు చేసి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేజి నుండి పీజి విద్యార్థులందరికి ఉచిత బస్సు పాస్ అందచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అంజి, విజయ్, అమర్, జిల్లా సహాయ కార్యదర్శులు అబు బకర్, లక్ష్మినారాయణ, సభ్యులు రాము, ఆర్యన్, సంజయ్, విల్సన్ తదితరులున్నారు.

## నోటిఫికేషన్‌లో ఎలాంటి పొరపాట్లు ఉండరాదు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** మెగా డిఎస్‌సి అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికేట్ వెరిఫికేషన్‌లో ఎలాంటి పొరపాట్లు ఉండకూడదని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం నన్నూరు టోల్ ప్లాజా వద్ద శ్రీనివాస బిఎడ్ కాలేజీ, రాఘవేంద్ర బీఎడ్ కాలేజీలో మెగా డిఎస్‌సి 2025అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు సంబంధించి చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిఎస్‌సి వెరిఫికేషన్ కేంద్రాలకు సర్టిఫికేట్ల పరిశీలన నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులు ఏ చిన్న సమస్య ఎదుర్కోవడానికి వీల్లేదన్నారు. ఇంటర్‌నెట్, విద్యుత్ సదుపాయాలకు అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సబ్జెక్టు వారిగా ఏర్పాటు చేసిన గదులను కలియదిరిగి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేలా ప్రతిఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 2600మంది అభ్యర్థులు ఎంపికయ్యారని సర్టిఫికేట్ల పరిశీలన నిమిత్తం 54బృందాలను ఏర్పాటు చేశామని, అదనంగా మరో కొన్ని బృందాలు ఉన్నాయని విద్యాశాఖాధికారి కలెక్టర్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్‌పాల్, నంద్యాల డిఈఓ జనార్ధన్‌రెడ్డి, డిఎస్‌సి సర్టిఫికేట్ వెరిఫికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూపాడుబంగ్లా ఎస్ఐగా కె.మల్లికార్జున



ఎస్ఐ మల్లికార్జున

**జూపాడుబంగ్లా,మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కె.మల్లికార్జున సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నంద్యాల జిల్లా వీఆర్ నుంచి బదిలీపై జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ లక్ష్మినారాయణకర్నూలు డీటీసీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ నేరనియంత్రణ, గ్రామాలలో శాంతి భద్రత పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు. నేరాల నియం త్రణే లక్ష్యంగా భావించి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామాలలో ఏలాంటి అల్లర్లు జరగకుండా చూస్తానని అన్నారు. గ్రామాలలో ఏలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తేవాలని, చిన్న గొడవలను పెద్దదిగా చేసుకోకుండా ఉండాలన్నారు. రేపు జరగబోయే వినాయక చవితి వేడుకలు, నిమజ్జనంలలో ఏలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటామన్నారు.

## నానో యూరియా, నానో డిఎపిలపై అవగాహన కార్యక్రమం

**అవుకుమేజర్,న్యూస్‌:** అవుకు వ్యవసాయ అధికారి కలిమున్నిసా ఆధ్వర్యంలో ఇఫ్కో కంపెనీ వారు నానో యూరియా మరియు నానో డిఏపి అవుకు మండలంలోని అవుకు గ్రామంలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా మాట్లాడుతూ ప్రతి రైతు నానో యూరియా మరియు నానో డిఏపిలపై ఉన్న అపోహలు మంచి దిగుబడులు సాధించాలని తెలియజేశారు. రసాయన ఎరువు అయిన యూరియా వాడటం వల్ల భూసారం దెబ్బతింటుంది అదే నానో యూరియా మరియు నానో డిఏపి వాడటం వల్ల భూమికి ఎటువంటి నష్టం కలగదు పిచికారి చేయడం వల్ల మొక్కకు నేరుగా అందుతుంది పైగా ఖర్చు సమయం కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కంపెనీ సేల్స్ ఫెర్టిలైజర్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు , రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోండి

– ఎస్ఐ రామిరెడ్డి



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఉయ్యాలవాడ ఎస్ఐ రామిరెడ్డి సూచించారు. ఉత్సవ సమితి సభ్యులు, అధికారులతో సోమవారం స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణపతి మండపం వద్ద ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మండప నిర్వాహకులు 24 గంటల పాటు జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. మత్తుపానీయాలు సేవించి కార్యక్రమంలో పాల్గొనరాదని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలను, వృద్ధులను నదీ దగ్గరకు తీసుకెళ్ళరాదని అన్నారు. ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ కుందూ నది ఉధృతంగా ప్రవహిస్తుండటం వలన నిమజ్జన కార్యక్రమాన్ని చీకటి పడే సమయంలోగా పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ నిమజ్జన సమయంలో నిషేధిత ప్లాస్టిక్ రంగులను వాడరాదని కోరారు. విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ అగ్గి రాముడు మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద విద్యుత్ సరఫరా విషయంలో ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆళ్ళగడ్డ అధ్యక్షుడు ఆవుల విజయ భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, సహాయ కార్యదర్శి నాగరాజు, నంద్యాల జిల్లా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు విశ్వనాథ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఆయా గ్రామాల నుంచి వచ్చిన ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పంట పొలాలను కాపాడండి



కలెక్టర్‌తో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అడవి జంతువుల బారి నుంచి రైతుల పంట పొలాలను కాపాడాలని ఏపీ రైతు సంఘం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ అటవీ సమీప గ్రామాల పంట పొలాల్లోకి అడవి జంతువులు రాకుండా రక్షణ వలయాలు నిర్మించాలని పంట నష్టం కల్గించే పందుల కాల్చివేతకు అనుమతి కల్పించాలని అన్నారు. జిల్లాలో అటవీ సమీప ప్రాంతాలైన కొత్తపల్లి, ఆత్మకూరు, మహానంది, రుద్రవరం, చాగలమర్రి, బండిఆత్మకూరు, తదితర ప్రాంతాల్లో రైతులు సాగు చేసుకుంటున్న మినుము, మొక్కజొన్న, వరి, శనగ, తదితర పంటలకు అడవి పందులు నష్టం చేకూరుస్తున్నాయని అన్నారు. సరైన గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్న రైతాంగానికి పంట నష్టం మరింత భారమని అన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఆ ప్రాంతాల చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని కోరారు.

# పింఛన్లపై దివ్యాంగుల ధర్నా



ధర్నా చేస్తున్న దివ్యాంగులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అర్హులైన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని, దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లను వెరిఫికేషన్ పేరుతో వికలాంగత్వ శాతాన్ని తగ్గించారని కలెక్టర్ కార్యాలయం వద్ద డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిఎంహెచ్ఓ వెంకటరమణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మస్తాన్ వలీ మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్ వెరిఫికేషన్ పేరుతో వికలాంగత్వాన్ని భారీగా తగ్గించారని అన్నారు. 2010లో సదరం క్యాంప్‌లో ముగ్గురు డాక్టర్లతో కూడిన బృందం పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేశారని అన్నారు. ఇప్పుడేమో వెరిఫికేషన్ పేరుతో శాతాన్ని తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ చర్యలు మానుకోకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి శాపంగా ఉన్న 174 జీఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న రజక సంఘం నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం రజకులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి గురు శేఖర్, కర్నూలు సిటీ కార్యదర్శి సి శేషాద్రి, మహిళా నాయకురాలు ఈవెల్‌వెస్ రత్నమ్మలు డిమాండ్ చేశారు. ఏపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చాకిరేవు ధర్నా కార్యక్రమం జిల్లా ట్రెజరర్ సిహెచ్ శ్రీనివాసులు, ఓల్డ్ సిటీ కార్యదర్శి సి జయమ్మల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక కార్పొరేషన్‌కు రూ.1000కోట్ల నిధులు కేటాయించాలని, 50సం॥లు నిండిన ప్రతి రజకునికి రూ.5వేలు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. జీఓ 27ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ధోబీ పోస్టులను రజక వృత్తిదారులచే భర్తీ చేయాలన్నారు. తెదేపా, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో రజకులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలన్నారు. హామీలను అమలు చేయకుంటే భవిష్యత్తులో అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాముడు, సుంకన్న, డా. శేఖర్ బాబు, బాలు, ఎల్లయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య విభాగం తనిఖీ



మానసిక వికలాంగులతో మాట్లాడుతున్న లీలా వెంకట శేషాద్రి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పెంచికలపాడు విశ్వభారతి హాస్పిటల్‌లో ఉన్న మానసిక ఆరోగ్య విభాగాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మానసిక వికలాంగుల సంక్షేమం కొరకు వారికి న్యాయ సహాయం అందించడం కోసం ఎల్ఎస్‌యుఎం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వార్డులో ఉన్న మానసిక వికలాంగులను కలిసి వారితో మాట్లాడారు. అలాగే లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ మనో న్యాయ్ సభ్యులు వారి యొక్క సంబంధి ఫోన్ నెంబర్లు ఉన్న బోర్డును ఆవిష్కరించారు. ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే బోర్డులో ఉన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తే వారికి న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేంద్ర కుమార్, డా. శివ శంకర్ రెడ్డి, సైకియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంతో పాటు మండలంలోని ఎరువుల దుకాణాలను తహశీల్దార్ శ్రీనివాస్ గౌడు, మండల వ్యవసాయ అధికారి స్వాతి, ఎస్సై సురేష్‌లు కలిసి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా డీలర్ యొక్క డిబిటి మరియు ఫిజికల్ బ్యాలెన్సులను తనిఖీ చేయడం జరిగింది. దుకాణాల వద్దకు వచ్చిన రైతులతో ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో ఖచ్చితంగా రశీదులు తీసుకోవాలని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిస్తే ఫిర్యాదు చేయాలని అధికారులు తెలిపారు. ఫిర్యాదు రుజువైతే ఎఫ్‌సిఓ 1985 మరియు ఈసి యాక్ట్ కింద డీలర్ల లైసెన్స్ రద్దు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్ స్టేషన్ పక్కనున్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 96ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజా ఫిర్యాదులలో కొన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నందికొట్కూరుకు చెందిన తస్లీమా, కర్నూలుకు చెందిన సాధిక్ కలిసి 6మంది నుండి రూ.30లక్షలు తీసుకుని మోసం చేశారని న్యాయం చేయాలని కర్నూలుకు చెందిన దివ్యాంగుడైన మురళీమోహన్ ఫిర్యాదు చేశారు. కర్నూలు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో మా కుమారుడికి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని లక్ష్మణబాబు, సూర్య మాధవ రావులు కలిసి రూ.6లక్షల50వేలు తీసుకుని మోసం చేశారని కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్‌ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణీకులకు ఉచిత మినరల్ వాటర్

– ఎంపీ బైరెడ్డి శబరి



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రంలోని ఆర్‌టీసీ బస్టాండ్ ఆవరణంలో ఆర్‌టీసీ కార్మికులకు, ఉద్యోగులకు, ప్రయాణీకులకు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎంపీ బైరెడ్డి శబరి నిధులతో నిర్మించనున్నట్లు సెంట్రల్ ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తాన తెలిపారు. సోమవారం నంద్యాల ఆర్‌టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఎంపీ నిధులతో చేపట్టనున్న మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను ఆర్‌టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తాన భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణీకులకు, కార్మిక, ఉద్యోగుల కోసం ఉచిత మినరల వాటర్ ప్లాంట్‌ను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూస్ ఏఈ సురేష్, టీడీపీ నాయకులు అజయ్, మనోజ్, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను బ్లాక్‌లో అమ్మితే చర్యలు తప్పవు

– తహశీల్దార్ అనిల్ కుమార్



**సంజామలమేజర్,న్యూస్:** సంజామల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను సోమవారం పోలీసు సిబ్బందితో కలిసి తహశీల్దార్ పి. అనిల్ కుమార్ అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రికార్డులతోపాటు యూరియా గోదామును ఆయన పరిశీలించారు. యూరియా ను రైతులకు అధిక ధరలకు విక్రయించినా బ్లాక్ మార్కెట్‌లో అమ్మినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీటీ తులసి కృష్ణ, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి ఫరూక్



సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణ ప్రజలు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసు కురావాలని, వాటిని సత్వరమే పరిష్కరించి న్యాయం చేస్తామని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. సోమవారం నంద్యాల తెలుగు దేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్)లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని తెలిపారు. పట్టణ ప్రజలు పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుంచి అర్జీలను స్వీకరించారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అర్జీదారులు పాల్గొన్నారు.

# మహాగణపతిని పూజిస్తే కదళీ పూర్ణఫలం

**- భగవంతుని సేవలో శ్రీభగవత్ సేవా సమాజ్**

**- పర్యావరణానికి అధిక ప్రాధాన్యత**



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న మంత్రి ఫరూక్



శ్రీవరసిద్ధి వినాయక చవితి ఉత్సవాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బాలాజీ కాంప్లెక్స్ సభ్యులు




మహాగణపతి శ్రీకదళీపూర్ణఫల గణపతిని ఆవిష్కరిస్తున్నట్లు కరపత్రాన్ని విడుదల చేస్తున్న శ్రీభగవత్ సేవా సమాజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భగవంతునికి ముందుగా తియ్యదనాన్ని సమర్పించుకుంటే అంతటి తియ్యదనమైన కోరికలు తీరుస్తాడని భక్తులు భగంతునికి కదళీ పూర్ణఫలం అంటే అరటి పండును సమర్పించుకుని తమ మొక్కులను తీర్చుకుంటారు. ముఖ్యంగా మహాగణపతికి అరటిపండ్లు అంటే మహాఇష్టం. భగవంతునికి సమర్పించడానికి ఎన్ని ఫలాలు ఉన్నప్పటికీ ముందుగా భక్తుడు అరటి పండుకే ప్రాధాన్యం ఇస్తాడనడంలో అతిశయోక్తి లేదు. అరటికి అంత ప్రాధాన్యత ఉంది కాబట్టే శ్రీభగవత్ సేవా సమాజ్ శ్రీమహాగణపతి సేవలో ముందుంటూ పర్యావరణానికి అనుకూలంగా ప్రతి ఏడాది వినాయక చవితి ఉత్సవాలలో తమ ప్రత్యేకతను చాటుకుంటూ ప్రకృతికి తమవంతుగా సహాయం అందిస్తున్నారు. 2012లో నారికేళ(టెంకాయ)తో మొదలైన వీరి ప్రస్తానం అంచెలంచెలుగా ఇప్పటి వరకు దిగ్విజయంగా కాలుష్యరహిత గణపతులను చేయడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఈ ఏడాది కదళీపూర్ణఫల మహాగణపతికి అంకురార్పణ చేశారు. దాదాపు 12,108 అరటి ఫలాలతో అలంకరణ చేస్తుండడం విశేషం. లోకకల్యాణార్థం ప్రప్రథమంగా శ్రీసిద్ధిబుద్ధి సమేత శ్రీవినాయక స్వామి వారి దివ్య కల్యాణోత్సవం జరుపుతుండడం మరో విశేషంగా చెప్పవచ్చు. స్వామి వారి దర్శనం ప్రతిరోజు ఉదయం 9గంటల నుంచి 1గంట వరకు, సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ఉంటుందని సేవాసమాజ్ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రావు, కార్యదర్శులు శ్రీనివాస్, జయప్రకాశ్‌లు పేర్కొన్నారు. పాంచాహ్నిక దీక్షతో స్మార్త పండిట్ యాదవల్లి కార్తికేయ శర్మ నేతృత్వంలో మహాస్వరూప మహాగణపతికి పూజలు చేస్తారని తెలిపారు.

**పర్యావరణ హితం మట్టి గణపతులకు ప్రాధాన్యం :** నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లోని మండపంలో గణేష ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల కరపత్రాన్ని మండ ప నిర్వాహకులు కశెట్టి చంద్రశేఖర్, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2013 నుంచి మట్టి వినాయక విగ్రహాలతోనే ఉత్సవాలకు శ్రీకారం చుట్టామని పర్యావరణ హితం కోరి మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి భక్తులకు అందజేస్తున్నామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కాలుష్యం పెరుగుతున్న తరుణంలో మట్టి వినాయక విగ్రహాల ప్రతిష్టాపన ద్వారా పర్యావరణ హితమైన సందేశాన్ని ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 1200మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మట్టి విగ్రహాలను భక్తులు ఆరాధిస్తుండడం హర్షణీయమన్నారు. ప్రజల్లో చైతన్యం తేవడమే తమ లక్ష్యం అన్నారు. నదులు, చెరువులు కలుషితం కాకుండా భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించడానికి ఇది ఎంతో అవసరమని సభ్యులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నారాయణ, శ్రీనివాసకుమార్, సురేష్‌బాబు, సుబ్బరామయ్య, సత్యనారాయణలు పాల్గొన్నారు. అనంతరం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

**మంత్రి ఫరూక్‌చే మట్టి వినాయక విగ్రహాల పంపిణీ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భంగా కల్పనా సెంటర్ వివేకానంద విగ్రహం వద్ద భాష్యం పాఠశాల,టాటా ఏఐఏ వారు నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పంపిణీ చేశారు ఈసందర్భంగా మంత్రి ఫరక్ మాట్లాడుతూ వినాయకుని ప్రతిమల పంపిణీ చేయడం సంతోషంగా ఉందని ప్రజలు చవితి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కులమతాలకు అతతంగా పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అవార్డు గ్రహిత దుర్గాప్రసాద్‌కు ఘన సన్మానం




దుర్గాప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

**ఆలూరు(హొళగుంద),మేజర్‌న్యూస్ :** బహుజన టైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ నేషనల్ అవార్డు అందుకున్న శుభ సందర్భంగా సోమవారం ఆలూరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు.సన్మాన సభలో ఆయన సేవల గురించి నాయకులు కొనియాడారు.ఆయనకు శాల్వలను కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు కత్తి రామాంజినేయులు ,పత్తికొండ డివిజన్ అధ్యక్షుడు గూళ్యంఎల్లప్ప,ఆదోని డివిజన్ అధ్యక్షుడు పంచగుండిగా వెంకటేశ్,బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిదానంద,ఏఈఎన్ ప్రసాద్,గుర్రం సూర్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకుడు వ్యాపారవేత్త ఎన్‌సీ శివప్రకాస్,బిఎస్‌పి నియోజికవర్గ ఇన్‌చార్జీ రామలింగ,మాజీ సర్పంచ్ నరసప్ప,వాల్మీకి యు నాయకుడు ఎల్లార్తి అర్జున్,మిక్కిలినేని శ్రీనివాసరావు,టీడీపీ సీతయ్య,బహుజనటైమ్స్ కర్నూల్ ఇన్‌చార్జీ విజయ్,టీడీపీ నాయకులు మల్లికార్జున,లక్ష్మన్న,వరాల శేఖర్,కుటుంబ సభ్యులు హాజరై ఘనంగా సన్మానించారు.

# కోవెలకుంట్ల పంచాయతీ సమస్యలపై పోరాటం

**- గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం అందించిన ప్రజా సంఘాలు**



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కోవెలకుంట్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక ఇన్‌చార్జ్ తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డికి, డిప్యూటి ఎంపీడీఓ ప్రకాష్ నాయుడుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కోవెలకుంట్ల మేజర్ పంచాయతీలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీ సిబ్బంది కాలనీల్లో సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది అక్కడక్కడ మురుగునీరు ఉండటంతో విష జ్వరాలతో అల్లాడుతున్నారని ఈ విషయాన్ని పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిపై నమ్మకంతో కోవెలకుంట్ల ప్రజలు ఆయనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించారని రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అభివృద్ధిని నియోజకవర్గంలో పరుగులు పెట్టిస్తుంటే స్థానిక అధికారులు మాత్రం సమస్యలను పట్టి పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం నాయకులు సుధాకర్, బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డె సుబ్బరాయుడులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లో పలు సమస్యలు ఉన్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని అధికారులను ప్రశ్నిస్తే ఎదురు తిరుగుతూ తమకు మంత్రి అండదండలు ఉన్నాయని అధికారులు ప్రజలపై మరింత రెచ్చిపోతున్నారని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి సమస్యలపై దృష్టి సారించి గాడి తప్పిన అధికారులను గాడిలో పెట్టి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చిరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీ పరిధి లోని కాలనీవాసులతో గ్రామ పంచాయతీ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక సభ్యులు వడ్డె సుబ్బరాయుడు, సిపిఎం డివిజన్ కార్యదర్శి సుధాకర్, కుందూ పరిరక్షణ సమితి అధ్యక్షు లు వెంకటసుబ్బయ్య, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకులు నంద్యాల ఓబులేసు, ఎమ్మార్పీఎస్ కోవెలకుంట్ల అధ్యక్షులు నవీన్, దాసరి సంఘం నాయకులు నరసింహులు, మురళీ, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.


# మట్టి వినాయకుడిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదామని నంద్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున గుప్త, జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు, కైన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్‌లు అన్నారు. వినాయక చవితి సందర్భంగా వాసవి జాగృతి ఇంటరేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లాల ఛార్టర్ గవర్నర్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త, నవనంది క్లబ్ అధ్యక్షుడు కూరాకు శ్రీనివాస దత్తాత్రేయల ఆర్థిక సహకారంతో వెంకటాచలం కాలనీలో పర్యావరణ పరిరక్షణకై సోమవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ మల్లిపెద్ది నాగరాజు, సభ్యులు శివశంకర్, మనోజ్, జయంత్, మోహన్, శ్రీనివాసులు, రంగయ్య, సుబ్బారావు, రవి ప్రకాష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# 5వసారి ఛైర్మెన్‌గా సీమ సుధాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారం



సీమ సుధాకర్‌రెడ్డిని, డైరెక్టర్లను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని హుస్సేనాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా సీమ సుధాకర్‌రెడ్డి 5వసారి ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని సిఈఓ మధుసూదన్ సోమవారం సంఘం కార్యాలయంలో ప్రమాణ స్వీకారాలు చేయించారు. అదేవిధంగా మెట్టుపల్లె టి.సుంకన్న, గార్లదిన్నె పి.భాస్కర్‌లు డైరెక్టర్లుగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సీమ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవికి ఎంపిక చేసిన డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మకు, యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ ద్వారా రైతులకు సకాలంలో రుణాలు సక్రమంగా అందేలా కృషి చేస్తానని, రైతులకు రుణాలు సంబందించిన అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రతి రైతుకు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా రుణాలు వచ్చేలా చూసుకుంటానన్నారు. అనంతరం ప్రమాణస్వీకారం చేసిన సీమసుధాకర్‌రెడ్డిని సన్మానించి సిఈఓ మధుసూదన్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సంఘం సిబ్బంది, డైరెక్టర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పండ్లు అమ్ముకునే వ్యక్తి కూతురు ఎంబిబియస్

**- తండ్రి కష్టానికి కూతురు ఎంబిబియస్ డాక్టర్**

**- రోడ్డుపై పండ్లు అమ్మి కూతురును చదివించిన తండ్రి - సంతోషంలో కుటుంబం**



**కోసిగి మేజర్ న్యూస్:** తన కుటుంబ పోషణకొరకు పండ్ల వ్యాపారం చేసుకుంటూ తన కూతురిని ఎంబిబియస్ డాక్టర్‌గా చేయాలన్న లక్ష్యంతో కష్టానికి ప్రతిఫలమే పండ్ల అమ్మే అతని కూతురు ఎంబిబియస్ డాక్టరుగా ఎంపికైన విషయం కోసిగి గ్రామంలో కనిపించింది. కోసిగి గ్రామానికి చెందిన మీనిగ పండ్ల బసవరాజు, మీనాక్షి అనే దంపతులకు ఒక కొడుకు, కూతురు జన్మించడం జరిగింది. ఆ ఇద్దరిని తన స్థోమత ఉన్నంతవరకు మౌంట్‌కార్మెంట్ స్కూల్‌లో 10వ తరగతి వరకు చదివించారు. సంధ్య అనే కూతురు 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక ప్రతిభ కనబర్చి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. అయితే తండ్రి బసవరాజు కూతురు ప్రతిభను గుర్తించి కోసిగిలో ఉన్న విద్యావంతులను, డాక్టర్లను సంప్రదించి తన కూతురును ఎలాగైనా ఎంబిబియస్ డాక్టరుగా చేయాలని పట్టుబట్టారు. దీనితో కర్నూల్లో ఓ ప్రైవేట్ కాలేజీలో చదివించి ఇంటర్ పూర్తయిన తరువాత నీట్ కోచింగ్‌కొరకు సంధ్యను పంపించారు. అయితే మొదటి నీట్‌లో డెంటాల్ ఎంబిబియస్‌కి ఎంపికావడం జరిగింది. అయితే డెంటాల్ మీద ఆ పాపకు మక్కువ లేకపోవడంతో రెండవసారి ఎంబిబియస్ డాక్టరే సాధించాలన్న లక్ష్యంతో నీట్ రాయడం జరిగింది. అయితే నీట్‌లో ప్రతిభ కనబర్చడంతో ఎంబిబియస్ డాక్టర్ కోర్సుకు ఎంపికైంది. ఎంబిబియస్ కోర్సు యస్వియు పద్మావతి మెడికల్ కాలేజ్‌లో సీటు రావడం జరిగింది. దీనితో కుటుంబంలో సంతోషంతో తల్లిదండ్రులు ఉన్నారు.

# మైనార్టీ కాలనీ "సొగసు చూడతరమా"

- వీధులన్నీ బురదమయం .. నివాసాలన్నీ జలమయం
- కాలనీ సమస్యలు పట్టని కౌన్సిలర్
- కౌన్సిల్‌లో గళం వినిపించారా.. !!
- కూతురు పదవి పై.. నాన్న పెత్తనం ..?
- విషపురుగుల భయాందోళనలో కాలనీ వాసులు









**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు పట్టణ శివారు కాలనీ .. అక్కడ అంతా మైనార్టీలే నివాసం .. అవికూడా పేద కుటుంబాలు.. రెకుల షెడ్లు తప్ప ఎక్కడో ఒక ఇంటినిర్మాంనం చేపట్టి ఉంటుంది.. వారు పట్టంలోకి వచ్చి పనులు చూసుకోవాలన్నా మామూలు సమయంలో గతుకుల రోడ్డుపైన వెళ్లాలి.. ఇక వానలు వస్తే వారి తిప్పలు వర్ణనాతీతం అనే చెప్పవచ్చు.. వీదులన్ని బురవమయంగాను.. రేకుల షెడ్లు జలమయంగాను మారుతున్నాయి.. ఇలాంటి మైనార్టీ కాలనీ సమస్యలు పట్టని కౌన్సిలర్‌తో ఐదేళ్లలో ఎక్కడా అభివృద్ధి అయితే కనిపించడంలేదని కాలనీ వాసులు వాపోతున్నారు.ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థి ఏనాడు కాలనీలోని ప్రజల ఇబ్బందుల గురించి ఆలోచించిన పాపాన పోలేదని అక్కడి జనం ఆందోళన చెందుతున్నారు.అక్కడ గెలిచిన అభ్యర్థి పెత్తనంలో తండ్రి పాత్ర కీలకంగా ఉన్నా ఏనాడు పై స్థాయి ప్రజాప్రతినిధులనుండి నిధులు రాబట్టలేక పోయ్యారనేది అక్కడి ప్రజల వాదన.. ఇలా పాలకులు, పురపాలన అధికారులు పట్టించుకోని పాపానికి మైనార్టీ కాలనీ సమస్యల సుడిగుండంగా మారి కాలనీ సొగసులు చూడతరం కావడంలేదు.. ఎద్దులమార్కెట్ దగ్గర నుండి మైనార్టీ కాలనీలోకి వెల్లే ప్రదాన రమదారి మొదలుకుని కాలనీల్లో ఉన్న దారుల అన్ని చిన్న వాన వచ్చినా చిత్తడి చిత్తడిగా మారుతాయి.. పాదచారులకు ఇబ్బంది కరంగాఉందనుకుంటే , వాహదారులు కూడా ఇళ్లకు చేరుకోలేని దుస్థితి ఆకాలనీ వాసులకు ఉంటుంది. వర్షాలు వస్తే చాలు అక్కడి నివాసం ఉండే జనం బిక్కు మంటూ ఆ రోజులు కాలం వెల్లదీస్తారు. అక్కడున్న విషపుగులు అన్ని ఇళ్లలో వస్తాయనే ఆందోళన మరో పక్క వారిని ప్రాణభయంగా వెంటాడుతుంది. కాలనీలో చేరుకున వర్షపు నీరు బయటకు పంపే మార్గాలు కూడా పురపాలనకు పట్టడం లేదని అక్కడి పరిస్థితులు బట్టి అర్థం అవుతుంది. వర్షాలు కురిసిన వర్షపునీరు బయటకు పంపే విదానంగా కనీసం కాలువలు ఏర్పాటు చేసినా సమస్య అంత జఠిలంగా ఉండకపోవచ్చు.. అలాగే కాలనీ వాసులలో పేదలకు అందించాలని 2016 ఏడాదిలో నిర్మించిన టిడ్కో గృహాలకు గ్రహణం పట్టించారు. ఏళ్లతరబడిగా పేదలకు అందని ద్రాక్షగా ఇంటి ప్రదేశాలు మిగిలిపోతున్నాయి.. కనీసం నివాసాలు ఉన్న చోట మౌలిక వసతులు చేపట్టరు. టిడ్కో గృహాలు అందించి ఇబ్బందులు తీర్చలేక పోతున్నారు. ఇలా ఇళ్లలోకి చేర్చినా కాస్తా పేద బతుకులకు ఉపశమనం కలుగుంది .చివరాకరకు తమ సమస్యలు తమే గలం విప్పాలని సామాజిక మాద్యమాల్లో సమస్యలను బయలపెట్టుకునే విధానాలకు కాలనీ యువకులు ముందుకు వచ్చినా ప్రయోజనం మాత్రం శూన్యంగానే కనిపిస్తుంది. ఇకనైనా సంపన్నులు ఉండే కాలనీల అభివృద్ధిపైనే దృష్టి పెట్టినా పేదలు నివాసాలు ఉండే శివారు కాలనీ అభివృద్దిని ముందుకు నడుపుతారో లేదో వేచి చూద్దాం..

# పేదల సంక్షేమాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం- ఎమ్మెల్యే బుడ్డా



- రైతుల సంక్షేమాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ట్రాక్టర్లతో ర్యాలీ... వందలాదిగా తరలివచ్చిన కూటమి నాయకులు
- సింగల్‌విండో, మార్కెట్ యార్డు చైర్మెన్‌ల ప్రమాణ స్వీకారం
- శిఖరం సంఘటనపై వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకోవాలి
- అభివృద్ధి పై నిలదీయండి... తప్పుడు ఆరోపణలు చేస్తే సహించను



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గంలోని అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మమేకమై కలిసికట్టుగా అందరి సమన్వయంతో శ్రీశైలం నియోజకవర్గం సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నానని, అదే తన ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం రైతు సంబరం, సూపర్ సిక్స్ పథకాలలో ఉచిత బస్సు విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీ వందకు పైగా ట్రాక్టర్లతో నిర్వహించగా ఎమ్మెల్యే బుడ్డా పాల్గొన్నారు. పట్టణంలోని నంద్యాల టర్నింగ్ నుంచి వ్యవసాయ మార్కెట్‌యార్డు వరకు ట్రాక్టర్ల ద్వారా విజయోత్సవ ర్యాలీ నిర్వహించగా కార్యకర్తలతో కెజి రోడ్డు మొత్తం పసుపుమయంగా మారింది. సొసైటి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌లు ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే కలిసి ఊరేగింపుగా మార్కెట్‌యార్డుకు చేరుకున్నారు. మార్కెట్‌యార్డు, సొసైటి చైర్మన్‌లు, డైరెక్టర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడం చంద్రబాబు నైజమని, జెండాను మోసిని ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామని అన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, మరింత అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజలకు గుర్తుండేలా నియోజకవర్గ రూపురేఖలు మార్చి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రైతుల సంక్షేమాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయని , దేశానికి పట్టెడన్నం పెట్టే రైతన్న బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమచేయడంతో పాటు వ్యవసాయ రంగానికి పెద్దపీఠ వేసిన ఘనత కూటమిదేనని అన్నారు. నియోజకవర్గంలోని రైతులకు రెండు పంటలకు పుష్కలంగా నీరందించి వారి కళ్ళలో అనందం చూడాలన్న అస్థవ్యస్థంగా ఉన్న సిద్దాపురం ఎత్తిపోత మరమ్మత్తు పనులు చేశామని, ఆయకట్టుకున్న చివరి ఎకరాకు కూడా నీరందించాలని పంట కాల్వలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయం సాధించారని అన్నారు. శిఖరం వద్ద అటవీ శాఖ ,అధికారులపై తప్పదాగి దాడులు చేశానని వైసిపి మాజి ఎమ్మెల్యే శిల్పా, నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అక్కడ ఏమి జరిగిందో వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. తప్పు చేసినట్లు చూపిస్తే మోకాళ్లపై కూర్చొని క్షమాపణ చెబుతానని, జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణలు నిజానిజాలు తెలుసుకొన్నారు కాబట్టే తాను పార్టీలో కొనసాగుతున్నానని అన్నారు. అడవిని నమ్ముకొని జీవనం సాగించే చెంచులు, ఇతరులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తే అడవికిలోకి అనుమతించకపోవడం, పలు అభివృద్ధి పనులకు అడ్డుపడడం లాంటి చేస్తున్నారనే విషయం మీ అందరికి తెలుసునని అన్నారు. 9 గంటలు దాటితే చెక్‌పోస్టు మూసి వేసి వాహనాలను అనుమతించకూడదని తెలిసిన అటవీ శాఖ అధికారులు శిఖరం వద్ద వాహనాలను పంపించడంపై ప్రశ్నించి వారి ఫోటోలు తీసుకున్నానే కాని ఎలాంటి దౌర్జన్యం చేయలేదని అన్నారు. వైసిపి నాయకులు నిజాలు తెలుసుకోకుండా దాడిచేసినట్లు చిత్రీకరించి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిపై పోటీ పడి అభివృద్ధి పనులు చేయకపోతే వే లెత్తి చూపించండి. కాని ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని వైసిపి నాయకులను బుడ్డా హెచ్చరించారు. ఈ క్యాక్రమంలో నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభమానులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ కానిస్టేబుల్ అభ్యర్థుల ధృవీకరణ పత్రాలు పరిశీలన



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు ల నియామక ప్రక్రియలో భాగంగా జిల్లా పోలీసు కార్యాల యంలోని పరేడ్ మైదానంలో సోమవారం దృవీకరణ పత్రాల పరిశీలన జరిగిందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం తెలిపారు. ఈ పరిశీల నకు మొత్తం 309మంది సివిల్ కానిస్టేబుల్ అభ్యర్థులకు గాను 297మంది హాజ రయ్యారు. అభ్యర్థుల విద్యార్హత, కులదృవీకరణ పత్రం, స్థానికత సర్టిఫికేట్, స్పెషల్ కేటగిరి సర్టిఫికేట్ ఇతర అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థుల వద్ద నుండి 3సెంట్ల అటెస్టేషన్ పత్రాలను తీసుకున్నారు. ఈ సంద´ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పారదర్శకంగా ఉద్యోగాల ప్రక్రియను నిర్వహిస్తు న్నామన్నారు. అభ్యర్థులు సమర్పించిన దృవీకరణ పత్రాలన్నింటినీ సమగ్రంగా పరిశీలిస్తున్నామన్నారు. పత్రాల పరిశీలన అనంతరం అర్హత కలిగిన అభ్యర్థులను తదుపరి నియామక దశకు ఎంపిక చేస్తారన్నారు. అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే నివృత్తి చేశామన్నారు. నేడు హాజరు కాని మిగిలిన 12మంది అభ్యర్థులకు ఏపిఎస్‌పి అభ్యర్థులతో పాటు నేడు మాత్రమే అవకాశం కల్పించబడునని ఎస్పీ తెలిపారు. నేడు 334మంది ఏపిఎస్‌పి కానిస్టేబుల్ అభ్యర్థులకు దృవీకరణ పత్రాల పరిశీలన ఉంటుందన్నారు. ఈ దృవీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌సిలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, ఏఆర్ డిఎస్పీ భాస్కర్‌రావు, డిసీఓఏఓఎస్ విజయలక్ష్మి, ఆర్‌ఐలు, సూపరింటెండెంట్లు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబరు 8న ఖాళీ చేయించే పనిలో ఉండండి



మాట్లాడుతున్న డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సెప్టెంబరు 8వ తేదీ నుండి ఏ, బి, సి క్యాంపు క్వార్టర్స్‌లో అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించేందుకు జిల్లా రెవెన్యూ అధికారి సి వెంకట నారాయణమ్మ సమన్వయంతో చర్యలు వేగవంతం చేస్తున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌అండ్‌బి, మున్సిపల్, పోలీస్, విద్యుత్ అధికారులతో డిఆర్‌ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ నివాసాల ఖాళీ ప్రక్రియను అమలు చేయడానికి మూడు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంతకుముందే నోటీసులు జారీ చేశారని ఆ నోటీసుల ప్రకారం స్వచ్ఛంధంగా ఖాళీ చేయాలని సూచించామని చెప్పారు. ఖాళీ చేయని వారి క్వార్టర్స్‌కు చట్టపరమైన చర్యలతో ఖాళీ చేయించనున్నట్లు డిఆర్‌ఓ హెచ్చరించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ మహేశ్వర్ రెడ్డి, ఏఓ శివరాముడు తదితరులున్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 25 ఆగస్టు 2025

## గణేష్ చతుర్థి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి.. రూరల్ సీఐ

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** పత్తికొండ రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్‌పరిధిలోని గ్రామాలలో ఈ నెల 27 నుండి29 వరకు నిర్వహిస్తున్న గణేష్ చతుర్థి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పత్తికొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులిశేఖర్ నిర్వాహకులకు తెలిపారు.సోమవారం సాయంత్రం జొన్నగిరి పోలీస్ స్టేషన్ ఆవరణంలో వినాయక ఉత్సవ కమిటీ వారికి పండగ నిర్వహణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐ పులి శేఖర్ ఎస్సై ఎన్. సి. మల్లికార్జునలు నిర్వాహకులకుపండగ ఎలా




నిర్వహించాలి అనే విషయంపై సూచనలు తెలియజేశారు. ముఖ్యంగా నిర్వాహకులు వినాయకుని మండపాలు ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ శాఖ అధికారులు సూచనలు సలహాతో విద్యుత్తు మండపాలకి ఉపయోగించుకోవాలని తెలిపారు. అలాగే నిమజ్జన సమయంలో చాలాఅతి జాగ్రత్తగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.నిమర్జనం సమయంలోఒకరు ముందు మరొకరు ముందు అనే పంతాలకు పోకుండా అందరూ సమానంగా పోయే విధంగా చూసుకోవాలని తెలిపారు. నిర్వాహకులు పోలీసుల సూచనలు సలహాలు తప్పక పాటించాలని, లేకపోతే జరిగే పరిణామాలకు నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన బి.సి రాజారెడ్డి

**– తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు**

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణ శివారులోని బేతంచెర్ల మార్గంలో వెలిసిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయం దగ్గర రూ.4లక్షలు విలువ చేసే ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అయ్యప్పస్వామి భక్తులకు, పట్టణ ప్రజలకు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా బి.సి రాజారెడ్డి పూజా కార్యక్రమం ముగిసిన తరువాత మినరల్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య దృష్ట్యా శుద్ధజలం అందించాలన్న సంకల్పంతో చాలాచోట్ల సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా అయ్యప్పస్వామి గుడి దగ్గర ఉచిత కూలింగ్ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్లాంట్ కరెంటు బిల్లుతో


మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న బి.సి రాజారెడ్డి

పాటు నిర్వహణ మొత్తం తన సొంత నిధులతోనే చేపట్టడం జరుగుతుందన్నారు. అయ్యప్పస్వామి సొసైటీ,మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టాలి


మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని దళితుల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.రెండు కోట్లు నిధులు మంజూరు చేయాలని, అలాగే రిక్రియేషన్ క్లబ్ ఎదురుగా డివైడర్ కు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం పార్టీలకతీతంగా దళిత,బహుజనులు, దళిత ప్రజా సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఐక్యత ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్‌కమిషనర్‌గంగిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదె న్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, మాల మహానాడు నాయకులు మాజీ కౌన్సిలర్ కోరిశెట్టి మధుబాబు,బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు సంకుల మహాలింగప్పలు మాట్లాడుతూ..డా.బి.ఆర్. అంబేద్కర్ భవనంనకు కేటాయించిన స్థలంలో మున్సిపల్ స్థలంగా బోర్డు వేయడం సరికాదన్నారు. దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరిట ఎమ్మిగనూరు పట్టణంలో సంజీవయ్య నగర్‌గా రూపుదిద్దుకున్నప్పటికీ ఇంతవరకు బోర్డు ఏర్పాటు చేయలేదని ఆవేదన చెందారు. దళితుల న్యాయమైన సమస్యలపై స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.వి.జయ నాగేశ్వరరెడ్డి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**గడివేముల,మేజర్‌న్యూస్ :**జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రం కేంద్రంలోని ఎరువులు, మరియు పురుగు మందులు విక్రయించే అన్ని దుకాణాలపై సోమవారం మండల రెవెన్యూ అధికారి వెంకటరమణ మండల వ్యవసాయ అధికారి జీకే. పవన్‌కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్, కానిస్టేబుల్ యు ,నాగశేషులు మరియు ఏం. ప్రభాకర్‌లు సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ధనలక్ష్మి ఫర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్, శ్రీ దుర్గ భవాని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, వెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాలలో ఉన్న యూరియా బస్తాల నిల్వ వివరాలు స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.



కొంతమంది వ్యాపారులు యూరియాను స్టాక్ నిల్వ ఉంచి, అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా వ్యాపారులు యూరియాను దాచి పెట్టి, కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు అమ్మితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి, సరైన ధరకే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కఠినమైన పర్యవేక్షణ చేస్తోందనీ. రైతులు కూడామీ యొక్క పంటలకు సిఫారసు చేసిన మోతాదులోని యూరియావినిగించుకోవాలన్నారు. మోతాదుకు మించి యూరియాను వాడరాదనీ. పంటలకు మోతాదుకు మించి యూరియా వాడటం వలన దుష్ప్రభావాలు ఉంటాయన్నారు. ఇప్పుడు అవసరమైన రైతులు మాత్రమే యూరియాను తీసుకోవాలనీ. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు తరచూ కొనసాగుతాయన్నారు.

## వైయస్సార్ కన్వీనర్ కు మాతృవియోగం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, మాతృవియోగం జెడ్పిటిసి సభ్యురాలు లక్ష్మీదేవి కి స్వయానా అత్త భాగ్యమ్మమృతిచెందింది. దీంతో పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు సంతాపం తెలిపారు. పగలమర్రి మేజర్ గ్రామపంచాయతీఉప సర్పంచ్, వైఎస్ఆర్సిపి నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త, చక్రం సంస్థల అధినేత, బేస్బాల్ జిల్లా అధ్యక్షులు, షబ్బీర్ అహ్మద్, సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, జిల్లా ప్రచార కార్యదర్శి, గణేష్ రెడ్డి, షేక్ మహమ్మద్ సోహెల్, దేవేంద్ర నాథ్ రెడ్డి,ఖాదర్బాషా, వార్డు సభ్యులు బురాన్ దిన్ పరామర్శించి మృత దేహంపై పూలమాలవేసి సంతాపం ప్రకటించి నివాళులర్పించారు.

**గంగుల ఫోన్‌లో సంతాపం:** మండల కేంద్రమైన చాగలమర్రికి చెందిన భాగ్యమ్మ మృతి పట్ల ఆమె కుమారుడు, మండల కన్వీనర్ వైసిపి నాయకుడు కుమార్ రెడ్డికి, జడ్పిటిసి సభ్యురాలు లక్ష్మీదేవి, దేవేందర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు గంగుల ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డి, అలాగే వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి టేక్ బాబులాల్ ఫోన్ ద్వారా సంతాపం తెలిపారు.

## అన్నదాత ఆగ్రో ఏజెన్సీలో యూరియా అమ్మకం నిలిపివేత



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలోని చాగలమర్రి గ్రామంలో వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, పోలీస్, రెవెన్యూ, లేబర్ డిపార్ట్మెంట్ వారు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం టాస్క్ ఫోర్స్ టీంగా ఏర్పడి చాగలమర్రి లోని నెడ్ స్పెయ్స్ ప్రాసెస్సింగ్ లిమిటెడ్ కంపెనిలో తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగా నేతాజీ, అసిటెంట్ లేబర్ ఆఫీసర్ మురళీ కృష్ణ, ఎస్సై సురేష్, పశు వైద్య అధికారిని దీపా,వి.ఆర్. ఒ బాబయ్య కలిసి నెడ్ స్పెయిస్ కంపెనిలో అనధికారికంగా యూరియా వాడకం గురించి తనిఖీ నిర్వహించడం జరిగింది. తనిఖీలో ఎటువంటి యూరియా వాడకం జరగడం లేదు అని గమనించడం జరిగింది. తదుపరి ఏ.ఓ రంగా నేతాజీ గారు, ఎస్సై సురేష్, వి.ఆర్. ఓ బాబయ్య సంయుక్తంగా అన్నదాత అగ్రో ఏజన్సీస్, న్యు లక్ష్మి వేంకటేశ్వర ట్రైడర్స్, గురు దత్త ఆగ్రో కెమికల్స్ ఎరువుల దుకాణాలు తనిఖీ చేయడం జరిగింది. అన్నదాత ఆగ్రో ఏజన్సీస్ దుకాణంలో యూరియా స్టాకు నందు వెత్యాసం ఉన్నందున 50 వేల రూపాయల విలువైన యూరియా అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. యూరియా అధికధరకుఅమ్మినచోచట్టరీత్యచర్యలుచేపడతామని హెచ్చరించారు.

## పిజిఆర్‌ఎస్‌కు స్పందన కరువు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి స్పందన కరువైంది.మండలంలో సోమవారం మండలంలో మండల అధికారులు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ప్రజా స్పందన కరువైంది.మండలంలో ప్రజలకు,రైతులకు సమస్యలు లేవని కాదుగాని సమస్యల పరిష్కరంలో అడుగడుగునా నిర్లక్ష్యం,జాప్యం కనిపిస్తుంది.సమస్యల


వినతులను స్వీకరిస్తున్న డిప్యూటీ తహశీల్దార్ పురుషోత్తమ్ముడు

పరిష్కారం కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టు తీగిన పరిష్కారం కావడం లేదని అందుకే పిజిఆర్ఎస్ కార్యక్రమం పై ప్రజలకు విశ్వాసం కోల్పోతున్నారని ప్రజలు వాపోయారు.పిజిఆర్ఎస్ కార్యక్రమనికి కొన్ని శాఖల అధికారులు డిప్యూటీ తహశీల్దార్ పురుషోత్తమ్ముడు, ఆర్ఐ తరుణ్,ఏఓ మల్లేష్ కుమారు,మండల ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి,ఎంఈఓ జ్యోతి,ఆర్డబ్లివ్ఎస్ ఏఈ గోనెనాయక్, హౌసింగ్ ఏఈ సుమంత్, ఐసిడిసి బెళగల్ క్లస్టర్ సూపర్ వైజర్ జరీనా బాను హాజరు కాగా మిగతా శాఖల అధికారులు గైహాజరవుతున్నారని ప్రజలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమనికి పట్టాదారు పాసుబుక్ ల కోసం మూడు దరఖాస్తులు వచ్చాయని డిప్యూటీ తహశిల్దార్ పురుషోత్తమ్ముడు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష


చిన్నగోపాల్‌ను డోన్ సబ్‌జైలుకు తీసుకెళ్ళిన పోలీసులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని బోగోలు గ్రామానికి చెందిన చిన్నగోపాల్ అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వారం రోజులు రిమాండ్‌కు తరలించినట్లు వెల్దుర్తి పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో భాగంగా చిన్నగోపాల్ అనే వ్యక్తిని డోన్ కోర్టులో జడ్జి అనీల్‌కుమార్ ఎదుట హజరుపరచగా, 7రోజులు రిమాండ్‌ను జడ్జి విధించారు. కావున ఎవ్వరైనా మద్యం సేవించి వాహనాలను నడిపిన సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో బయటపడితే వారికి కూడా జైలు శిక్షతప్పదన్నారు.

## రైతులందరికీ యూరియా అంజేస్తాం..

**అధికారులు, టీడీపీ నాయకులు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రైతులు ఎవ్వరు అధైర్యపడవద్దని కావాల్సినంత యూరియాను ప్రభుత్వం అందజేస్తుందని కైరవాడి సహకార సంఘం అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు తిమ్మారెడ్డి, తహసీల్దార్ రాజేశ్వరి, ఏవో హేమలత అన్నారు. సోమవారం హెచ్ కైరవాడి సహకార సంఘం పరిధిలోని పుట్టపాశం, హెచ్ కైరవాడి గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలనుతహసీల్దార్,రాజేశ్వరి, ఏవో హేమలత తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఎరువులు ఎంత స్టాక్ ఉన్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెచ్ కైరవాడి గ్రామంలోని సహకార సంఘం ఆవరణంలో రైతులకు యూరియాను పంపిణీ చేశారు.ఈసందర్భంగా అధికారులుమాట్లాడుతూ యూరియా లేదని ఎవ్వరు బాధపడవద్దు కావాల్సినంత ప్రభ త్వం సరఫరా చేస్తుందన్నారు. అలాగే నానో యూరియాను కూడ వాడలని దీని వలన నత్రజని ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుందన్నారు. నాణ్యమైన దిగుబడి వస్తుం దన్నారు. సిబ్బంది రాంగోపాల్, రఘునాధ్యాదవ్, టీడీపీ నాయకులు మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ నరసయ్యగౌడ్, రాజేష్, రైతులు పాల్గొన్నారు.



# తెలుగుగంగ ఈఈ గా మురళీకృష్ణ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ డివిజన్ తెలుగు గంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఏం మురళీకృష్ణను నియమిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అన్నమయ్య సబ్ డివిజన్ పరిధిలో కడపలో డిఈఈగా పనిచేస్తూన్న ఆయనను ఆళ్లగడ్డ తెలుగు గంగ డివిజన్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమించారు. మురళీ కృష్ణ ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియమించడం పట్ల తెలుగు గంగ డివిజన్ ఇంజనీర్లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది, రైతులు, నీటి సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎస్ డి ఆర్ ఆకాంక్ష విద్యార్థి ఎంపిక



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన ఎస్ డి ఆర్ ఆకాంక్ష కళాశాల విద్యార్థి సాయి చైత్ర ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శనివారపు కొండారెడ్డి చైర్మన్ కొండా రెడ్డి సీనియర్ నేషనల్ బేస్‌బాల్ పోటీలలో జాతీయ స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థిని సాయి చైత్రను అభినందించారు. ఈ జాతీయ స్థాయి పోటీలుఈ నెల 29 నుండి సెప్టెంబర్ 2వ తేదీ వరకుమహారాష్ట్ర లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ కొండా రెడ్డి మాట్లాడుతూ సీనియర్ నేషనల్ బేస్ బాల్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి మహిళల విభాగంలో జాతీయ స్థాయిలో ఎంపిక కావడం తమ ఎంతో కళాశాలకు గర్వకారణమన్నారు.

## మెడిసిన్‌లో సీటు సాధించిన జిల్లా పరిషత్(బాలుర) హైస్కూల్ విద్యార్థి



### ఎంబిబిఎస్ సీటు సాధించిన దాదిపోగు కార్తీక్‌బాబు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని ఎస్సి కాలనీ పేద కుటుంబానికి చెందిన దాదిపోగు కార్తీక్‌బాబు వెల్దుర్తి శారత కాన్వెంట్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేసి, ఉన్నత విద్య 6వ తరగతి నుండి వెల్దుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు ఎస్సి హాస్టల్లో ఉంటూ చదువుకొని, హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సహాయంతో చిన్నటేకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఇంటర్ బైపిసి చదివి, డాక్టర్ కావాలన్నా లక్ష్యంతో విజయవాడలోని ప్రైవేట్ కళాశాలలో నీట్ పరీక్ష కొరకు కోచింగ్ తీసుకొని, నీట్ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించి, నేడు ప్రభుత్వ మెడికల్ కళాశాల కడపలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడం అంటే చదవాలన్న పట్టుదలతో పాటు, దేవుడి ఆశీర్వాదం ఉందని పలువురు పెద్దలు తెలిపారు. అనంతరం ఎంబిబిఎస్ సీటు సాధించిన కార్తీక్‌బాబును కాలనీవాసులు అభినందించి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఈ నెల 31 నుంచి శ్రీ పుట్లూరు మారెమ్మ మాత తిరుణాల

**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పుట్లూర్ గ్రామంలో శ్రీ మాత మారెమ్మ తిరుణాల సందర్భంగా ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ పెద్దలు చెప్పారు. ఈ నెల 31 న ముఖద్వార పూజలు, సెప్టెంబర్ 1న అమ్మవారి ప్రత్యేక పూజలు, 2న శ్రీమారెమ్మ మాతకు ప్రత్యేక పూజలతో పాటు కుష్మాండ బలి పూజలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 3,4న వృషబాలకు బండలాగు పోటీలను నిర్వహంచి ఆలయ కమిటి సభ్యుల సమక్షంలో బహుమతులను అందిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 4 వరకు అన్నదానం కార్యక్రమాన్ని చేపడతామని గ్రామస్తులు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశాలకు వినతి



సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదోని డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎరుకల రవికుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మధ్యకాలంలో ఆదోని డివిజన్ పరిధిలో ఎస్సీ ఎస్టీలపై దాడులు హత్యలుపెరిగిపోయాయి. వీటి నివారణకు మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని అందులో పేర్కొన్నారు. అదేవిధంగా మదిరే గ్రామంలో ఎస్టీ కేటగిరీ కింద రెండు అంగన్వాడీ పోస్టులు విడుదల చేశారు. అయితే ఆ గ్రామంలో ఎస్టీ కేటగిరీకి చెందిన ప్రజలు లేనందున ఆదోని ప్రాంత ఎస్టీ కేటగిరికి చెందిన ప్రజలకు ఆ రెండు పోస్టులను ఇవ్వాలని విన్నవించారు. అలాగే ప్రతి నెల చివరికి పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని సబ్ కలెక్టర్ ను కోరారు.

## వంగవీటి మోహన రంగ విగ్రహంపై పెడ జల్లిన వారిపై చర్యలు తీసుకోవాలి



శెట్టి విజయ్ కుమార్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం శనారుద్రవరం సెంటర్‌లో స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాము పై పెడ జల్లి అవమాన పరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని అహోబిలం శ్రీ కృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకోసం పనిచేసిన రంగ విగ్రహం పై పేడ జల్లి అవమానించిన వారి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాల పట్ల అవమానకర సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎరువుల దుకాణాలు గోడౌన్లను తనిఖీ చేసిన అధికారులు



గోడౌన్ లో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

**మిడుతూరు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడుమూరు కలమందలపాడు మరియు మండల కేంద్రంలోలోని పలు ఎరువుల దుకాణాలనుమండల వ్యవసాయ అధికారి, పీరు నాయక్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహాయ సంచాలకులుగిరీష్ మిడుతూరు మండల తహసిల్దార్ శ్రీనివాసులు,పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు పుస్తకాలు పరిశీలించారు. ఎవరైనాఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలియజేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి అని చెప్పారు. అలాగే రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే ఈ-పాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలియజేశారు. రైతులకు అందించాల్సిన ఎరువులు పక్కదారి పట్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు యూరియాప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలన్నారు. రైతులకు అమ్మకుండా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు పాల్గొనడం జరిగింది.

# యూరియా అక్రమ నిల్వలు,అధిక ధరలపై చర్యలు తీసుకోవాలి



**పాములపాడు,మేజర్ న్యూస్ :** మండలంలో యూరియా ఎరువుల కొరత నేపథ్యంలో కొంతమంది వ్యాపారులు అక్రమంగా నిల్వలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు ఎల్లయ్య, వీరారెడ్డి,బాలస్వామి, భూషణం,జబులయ్య, రామకృష్ణరెడ్డి, ఆవులయ,తదితరులుఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల దుకాణాలకు యూరియా సరిపడా వస్తున్న రైతు భరోసా కేంద్రాలకు ఎందుకు రావడం లేదని 270 రూపాయలు ఇరియాను 650 రూపాయలు విక్రయిస్తున్న మండల వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకపోవడం గమనార్ధమని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన బిల్లులు వేయించుకునే రావాలని సలహాలు ఇస్తున్నారన్నారు. రైతులకు సరిపడా యూరియా అందకపోవడంతోతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈపరిస్థితిని అరికట్టాలని, అక్రమ నిల్వలు చేస్తున్నవ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధిక ధరలకు అమ్మకాలు జరిగితే పేద రైతులు నష్టపోతారనిఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే మార్కెట్లలో తనిఖీలు చేసి, యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తూ పాములపాడు తహసిల్దార్ సుభద్రమ్మకు వినతి పత్రం అందించారు. రైతులు పాల్గొన్నారు.

# ఆదోనిలో వేరుశనగ వ్యాపారుల గ్రేడింగ్ లొల్లి



ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న అధికారులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ప్రత్తి, వేరుశనగ కొనుగోళ్ళకు ఎంతో ప్రసిద్ధిగాంచిన అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచే గాక, పొరుగు రాష్ట్రాల రైతులు సైతం తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి పెద్ద ఎత్తున ఇక్కడికి వస్తుంటారు. అయితే పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది ఆదోని మార్కెట్‌యార్డ్‌ప్రస్తుతపరిస్థితి. లోకమంతా ఒక రూలు ఉంటే.. ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మాత్రం ఇంకో రూలు నడుస్తోంది. జిల్లాలో సాధారణంగాకర్నూలు, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డులలో గ్రేడింగ్ విధానం లేకుండానే విక్రయాలు జరుగుతుంటాయి. మరి ఆదోని మార్కెట్ యార్డులో మాత్రం మార్కెటింగ్ శాఖ చట్టాలకు విరుద్ధంగా వ్యాపారులు నడుచుకుంటున్నారని రైతులు విమర్శిస్తున్నారు. రైతన్నల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారిని దగా చేయడంలో ఇక్కడి వ్యాపారస్తులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సోమవారం మార్కెట్ యార్డుకు వివిధ ప్రాంతాల నుంచి రైతులు వేలాది వేరుశనగ బస్తాలు విక్రయానికి తీసుకొచ్చారు. అయితే సోమవారం నుంచే అధికారులు పాసింగ్ (గ్రేడింగ్) విధానాన్ని రద్దు చేసినట్లు ప్రకటించారు. దీంతో వేరుశనగ వ్యాపారుల గ్రేడింగ్ లొల్లి మళ్ళీ మొదటికొచ్చింది. గ్రేడింగ్ విధానాన్ని కొనసాగిస్తేనే తాము కొనుగోలు చేస్తామంటూ వ్యాపారులు సాయంత్రం వరకు వేరుశనగ కొనుగోళ్ళు నిలిపివేశారు. టెండర్లు వేసేందుకు వ్యాపారస్తులు ముందుకు రాకపోవడంతో సెక్రటరీ కార్యాలయం ముందు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సహజంగా తాము పొలం లేదా ఇంటి వద్దనే బాగా ఆరబెట్టుకొని శుభ్రం చేసుకుని వేరుశనగను విక్రయానికి తీసుకొస్తున్నామని రైతులు చెబుతున్నారు. నాణ్యత పేరిట వ్యాపారస్తులు సరుకును తక్కువ ధరకు కొంటున్నారని వారు మండిపడుతున్నారు. వేరుశనగను ఎండలో ఎక్కువసేపు ఆరబెట్టడంతో పాటు కూలీల చేత శుభ్రం చేయించడం వంటి గ్రేడింగ్ విధానం వల్ల తూకాలు తక్కువగా వచ్చి ధర కూడా తక్కువ పలుకుతుందని రైతన్నలు వాపోతున్నారు. ఈ వివాదం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ దృష్టికి చేరింది. సత్వర చర్యలు చేపట్టాలని ఆయన మార్కెట్ యార్డ్ అధికారులతో మాట్లాడారు. వెంటనే ఎలాంటి గ్రేడింగ్ లేకుండా వ్యాపారస్తులు వేరుశనగను కొనుగోళ్లు చేయాలని అధికారులు అనౌన్స్ చేశారు. గతంలో వర్షాల ధాటికి రాసులలోని వేరుశనగ కాయలు నీటిలో కొట్టుకుపోయిన ఉదంతాన్ని రైతులు, అధికారులు గుర్తు చేసుకుని కాస్త ఆందోళన చెందారు. ఎట్టకేలకు కొనుగోళ్ళు జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తాత్కాలికంగా వ్యాపారస్తులు టెండర్లు వేసి కొనుగోళ్ళయితే చేశారు గాని, వివాదమైతే సద్దుమణగ లేదని తెలుస్తోంది. మంగళవారం, బుధవారాలు మార్కెట్ యార్డుకు బంద్ ప్రకటించారు.

**రైతు ప్రయోజనాలే ముఖ్యం -కల్పన మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆదోని :** రైతులకు నష్టం కలిగించే పాసింగ్ విధానం వద్దు అని వ్యాపారులకు చెప్పాం. రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యాపారస్తులు వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించాం.

# యూరియా పక్కదారి ?

**డోన్‌రూరల్,మేజర్ న్యూస్:**

రైతులకు అందాల్సినయూరియా పక్కదారి పడుతోంది. రైతులకు యూరియా కొరత రాకుండా కూటమి ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతున్నప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం బ్లాక్ మార్కెట్‌కు తరలుతుందనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా నిలువలపై జరిగిన తనిఖీలలో భాగంగా ఆదివారం డోన్ ఏ ఈ ఓ మధు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మస్తాన్ పట్టణ ఎస్సై రవిప్రకాష్‌లు స్థానిక మార్కెట్ యార్డ్‌లోని డిసిఎంఎస్ గోదామును తనిఖీ చేశారు. గోదాంలో డెబ్బై టన్నుల యూరియా నిల్వలకు సంబంధించి ఎలాంటి రికార్డులు లేకపోవడంతో డిసిఎం ఎస్ మేనేజర్ రాఘవేంద్రారెడ్డిని పోలీసులు విచారణ చేపట్టారు. రైతుల ఆధార్ నెంబర్‌తో ఈపాస్ మిషన్‌లో నమోదు చేసుకొని యూరియా పంపిణీ చేపట్టాల్సింది ఉండగా కేవలం మాన్యువల్ రికార్డులు మాత్రమే ఉన్నాయని రాఘవేంద్రారెడ్డి చెబుతుండడం పలుఅనుమానాలకు తావిస్తోంది. ఈనెల రెండవతారీకు యూరియా డోన్ డిసిఎంఎస్ గోదాముకు దిగుమతి కాగా రెండవ తేదీ నాలుగో తేదీ పంపిణీ చేసిన ఇరవై మూడు టన్నులకు సంబంధించిన ఆన్లైన్ బిల్లులు మాత్రమే ఉన్నాయని తదుపరి వివరాలు ఆన్లైన్ నందు రావడం లేదని పొంతన లేని సమాధానాలతో బుకాయించడం యూరియా పక్కదారి పట్టిందనటానికి బలం చేకూరుస్తుంది. అయితే రాఘవేంద్ర రెడ్డిపై గతంలో కూడా పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. గోదాంలో యూరియా మాయం పై ఉన్నతాధికారులు లోతైన విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మండలంలోని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సూర్య www.suryaa.com



# సూపర్ సిక్స్ పథకాలను సూపర్‌హిట్టుగా అమలు చేసిన కూటమి ప్రభుత్వం

**– విజయోత్సవ ర్యాలీలో మహిళలు**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు హామీలను సూపర్ హిట్టుగా కూటమి ప్రభుత్వం అమలు చేసిందని ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక టీటీడీ కళ్యాణ మండపం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు విజయోత్సవ ర్యాలీలో మహిళలు పాల్గొన్నారు. దాదాపుగా ఎనిమిది వేల మంది మహిళలు ర్యాలీలో పాల్గొని శ్రీ శక్తి సత్తాను చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

చంద్రబాబు మహిళ సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మహిళలతోపాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. మహిళల కోసం కూటమి ప్రభుత్వం ఏడాదికి మూడు సిలిండర్లు, ప్రతి ఇంట్లో బడికి వెళ్లే విద్యార్థులకు ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ది చేకూర్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. రాష్ట్రంలో మహిళలు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చున్నారు. త్వరలోనే 18 సంవత్సరాల నుండి ప్రతి స్త్రీకి ఆడబిడ్డ నిధి నుండి నెలకు రూ.1500లు అందజేసి సూపర్ సిక్స్ సూపర్‌హిట్ అవుతుందన్నారు. సైకోజగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు భ్రష్టు పట్టాయని కూటమి పాలన వచ్చిన తరువాతనే ఆర్థిక పరిస్థితిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ సామర్థ్యంతో మెరుగు పరిచి ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కూటమి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ పండుగను జరుపుకోవాలి..

**– మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం**
**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**ఆదోని, మేజర్ న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో గణేష్ మహోత్సవ వేడుకలను అందరూ కలిసి మెలిసి జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ కోరారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఎస్పీ హేమలత, ఆర్టీఓ శశిధర దీప్తి, వివిధ శాఖ అధికారులతోపాటు పట్టణ సిఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ విక్రాంత్ పటేల్ మాట్లాడారు. గణేష్ పండుగను అన్నివర్గాల ప్రజలు ఒకరినొకరు సహకరించి ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను జరుపుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముందుగా గణేష్ పండుగ, మినలాడినబీ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. పున ప్రజలు, వినాయక మిత్రమండలి నేతలు ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల వద్ద, అవసరమైతే సీసీ కెమారాలను ఏర్పాటు చేసే విధంగా చూసుకోవాలన్నారు. పోలీస్, అధికారులనుండి మిత్రమండలి నేతలకు ప్రభుత్వం నుండి సహాయ సహాకారాలు సంపూర్ణంగా ఉంటాయన్నారు. ప్రతి మండపం వద్ద రాత్రిపూట ఒకరు బాధ్యత తీసుకొని నిద్రించేలా మిత్ర మండలి నేతలు చూసుకోవాలన్నారు. మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు సాంకేతిక సమస్యలు ఎదురైతే అందుబాటులో చూపించిన పోలీస్‌స్టేషన్‌లో ఎంచుకొని నేరుగా ఇంట్లో నుండే అనుమతులను పొందవచ్చన్నారు. సోషల్ మీడియాల్లో పుకార్లు నమ్మి... వచ్చిన మేసేజ్‌లను అమాయకంగా ఫార్వార్డ్ చేసి సమస్యలకు తావివ్వకూడదన్నారు. ఎవరైనా అల్లరి మూకలు మేసేజ్‌లు పంపిస్తే వారి నిజ నిజాలు తెలుసుకునేందుకు ఏలాంటి ఫార్వార్డ్ చేసి అల్లర్లకు తావివ్వకూడదన్నారు. అలాం టివి జరిగితే మన పట్టణం, మన జిల్లా మన భవిష్యత్తు పిల్లల తరానికి కూడ చెడ్డపేరు ముద్రగా నిలిచిపోతుందన్నారు. సంతోషంతో సహనంగా ఉండి అందరూ గణేష్ ఉత్సవా లను సంబరాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కౌన్సిలర్ వై.జి. బాలాజీ గణేష్ పండుగ నమోదైన కేసులను ఎత్తివేయాలన్నారు. 14సంవత్సరాలుగా ఆదోనిలో జరిగిన అల్లర్లపై కేసు బనాయిం చుకొని కోర్టు చుట్టు తిరుగుతూనే ఉన్నారు. పండు సందర్భాల్లో తప్ప అధికారులు తమతో మాట్లాడిన పాపన పోలేదన్నారు. ఇప్పటికైనా ఆదోని పోలీస్‌స్టేషన్లో నమోదైన కేసులను ఎత్తివేసే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణ, చైర్మన్ లోకేశ్వరి, వివిధ పట్టణ సిఐలు, రెవిన్యూ, ఎంపిడిఓ, ఆర్టీఓ, ఐసిడిఎస్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో రెండు సొసైటీ కమిటి ఎన్నిక



తిమ్మాపురం సొసైటి కమిటి



గాజులపల్లె సొసైటి కమిటి



మార్కెట్ యార్డు మెంబర్‌గా మారెడ్డి కుమారి



మార్కెట్ యార్డు మెంబర్‌గా బోగ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని తిమ్మాపురం, గోపవరం సొసైటి చైర్మెన్‌లతో పాటు కమిటిని ఎంపిక చేసి ప్రమాణస్వీకారం చేయించారు. సోమవారం ఆత్మ కూరు మార్కెట్ యార్డులో జరిగిన ప్రమాణస్వీకారోత్సవ సమా వేశంలో ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ప్రమాణస్వీకారోత్సవ సమావేశంలో ముందు గా ఆత్మకూరు మార్కెట్ యార్డు కమిటి మెంబర్లుగా మారెడ్డి కుమారి, బోగ్యం లాలమ్మలతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం గోపవరం సొసైటి చైర్మెన్‌గా ఉమా మహేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లుగా సంపంగి సుబ్బయ్య, వంగాల లక్ష్మీ రెడ్డిలతో, తిమ్మాపురం సొసైటి చైర్మెన్‌గా నూలు వెంకటరంగయ్య, డైరెక్టర్లుగా అలీ నగరం ఈశ్వరయ్య, రాంపుల్లయ్యలచే ప్రమాణస్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా మెంబర్లుగా, చైర్మెన్లుగా, డైరెక్టర్లుగా ఎంపికైన వారిని ఆయా గ్రామాల్లోని ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ నరలా చంద్రమౌలీశ్వర్ రెడ్డి, మాజీ టీడీపీ మండల అధ్యక్షులు ఉల్లి మధు, తదితర టీడీపీ నాయకులు, కూటమి నాయకులు వారిని ఘనంగా సత్కరించారు.

## మహిళ అదృశ్యంపై కేసు నమోదు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మం డలంలోని అల్లీనగరం గ్రామానికి చెందిన మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. అల్లీనగరం గ్రామానికి చెందిన నిమ్మకాయల సాలమ్మ కూతురు ముద్దం శివలలిత గత నాలుగు నెలలుగా భర్తతో మనస్పర్థలు వచ్చి పుట్టింట్లోనే ఉందని ఫిర్యాది సాలమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నుంచి శివలలిత కనిపించడం లేదని కేసు పెట్టడం జరిగిందని అన్నారు. సాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. శివలలితకు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థులు సాధించిన విజయాలు జిల్లాకు గౌరవం తీసుకొస్తాయి

**– కలెక్టర్ పి రంజిత్ బాషా**



ప్రతిభ చూపిన విద్యార్థులతో కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు క్రీడల్లో సాధించిన విజయాలు జిల్లాకు గౌరవం తీసుకు వస్తాయని కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జార్ఖండ్‌లో జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 2, 3, 4 స్థానాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించి సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19, 20, 21 తేదీల్లో జార్ఖండ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన ఎస్ఎండి వలి, కౌశిక్, ఆరిఫ్ బాష, టి ప్రణీత, జై సాయి పల్లవి, అనిత, ఎం శ్రావణిలు పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రెండు, మూడు, నాల్గవ స్థానాలు సాధించినందుకు కలెక్టర్ అభినం దించారు. విద్యార్థులు క్రీడల్లో సాధించిన విజయాలు జిల్లాకు గౌరవం తీసుకొస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జెసి డా.బి నవ్య, డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ లోకేష్ ఆర్గిన, సెక్రటరీ సెక్రటరీ వేణుగోపాల్, జాయింట్ సెక్రటరీ రేష్మ పాల్గొన్నారు.

# పండుగలు సోదర భావంతో జరుపుకోవాలి

**– మత పెద్దలతో శాంతియుత సమావేశం – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ, పాల్గొన్న వివిధ మతాల పెద్దలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు పండుగలను సోదర భావంతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఈ నెల 27న వినాయక చవితి పండుగ, సెప్టెంబరు 4న వినాయక నిమజ్జనం పండుగలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శాంతియుత (పీస్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలోని వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో ఎస్పీ మాట్లాడారు. ముఖ్యమైన వినాయక విగ్రహాల వద్ద తాత్కాలిక సిసి కెమెరాలను అమర్చుకునే విధంగా చూడాలన్నారు. కచ్చితంగా రాత్రివేళల్లో విగ్రహాల వద్ద ఒకరు కాపలా ఉండేలా ఉత్సవ కమిటీ సభ్యులు చూడాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా అందరు సహకరించాలన్నారు. కుల,మతాలకు అతీతంగా ప్రశాంతమైన వాతావరణంలో కలిసిమెలసి పండుగలు జరుపుకోవాలన్నారు. పుకార్లు, వదంతలను ప్రచారం చేయకూడదన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భద్రతను పటిష్టం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, పార్థసారథి, విక్రమసింహా, నాగరాజారావు, తబ్రేజ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మత పెద్దలు, ప్రభుత్వ ఖాజీ సయ్యద్, అబ్దుల్ సలాం, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్, గోరంట్ల రమణ, మౌలానా అబ్దుల్ ఖదీర్, మిలాద్ కమిటీ అధ్యక్షుడు మౌలానా సయ్యద్ షఫీబాషా ఖాద్రి, జామియా మసీదు ధర్మకర్త బాసు మియా, టిడిపి మైనార్టీ లీడర్ షమీబాషా, ప్రతాపరెడ్డి, పూల రంగస్వామి, మద్దిలేటి, జోగయ్య శర్మ, అబ్దుల్ రజాక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ హిట్

**– ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, మహిళలు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు సూపర్ హిట్‌గా కొనసాగుతుందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. సోమవారం కోడుమూరు పట్టణంలో పెద్ద ఎత్తున మహిళలు, స్థానిక ప్రజలతో నిర్వహించిన సూపర్‌సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దస్తగిరి పాల్గొన్నారు. మహిళలతో కలిసి ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు మహిళా సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మెగా డిఎస్‌సి ద్వారా ఉద్యోగాలు, అన్నాక్యాంటీన్ తదితర పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం చంద్రబాబునాయుడు దేనన్నా రు. పట్టణ ప్రజలు చాలాకాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి కెడిసిసి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గాజులదిన్నె ప్రాజెక్టు చైర్మన్ కెఈ మల్లికార్జున గౌడ్, టిడిపి మండల కన్వీనర్ అనుగొండ రామకృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు, నాయ కులు ఎల్లప్ప నాయుడు, గోరంట్ల సర్పంచ్ బాలకృష్ణ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.